మార్కులు ఇలా పెంచుకుందాం!

ఆంధ్రప్రదేశ్‌లో గ్రూప్-I మెయిన్స్ పరీక్ష జూన్ నెలకు వాయిదా పడటంతో అభ్యర్థులు నియామక పరీక్షకు సమగ్రంగా సన్నద్ధం కావడానికి తగిన వ్యవధి దొరికింది. అయితే ఈ సమయాన్ని ఏ విధంగా సద్వినియోగం చేసుకుని మెరుగైన మార్కులు సాధించే అవకాశాలు ఉన్నాయో పరిశీలిద్దాం!



తెలుగు, ఇంగ్లిషు భాషలపై నిర్వహించే క్వాలిఫైయింగ్ పరీక్షలు కొంతమందికి ఇబ్బంది కలిగిస్తాయి. ముఖ్యంగా ఇటీవలి కాలంలో నర్సరీ నుంచి గ్రాడ్యుయేషన్ వరకు కూడా ఇంగ్లిష్ మీడియంలో చదివిన చాలామంది అభ్యర్థులు తెలుగులో మాట్లాడగలుగుతున్నారు కానీ తెలుగులో రాయడాన్నీ, చదవడాన్నీ క్లిష్టంగా భావిస్తున్నారు. ముఖ్యంగా ఇంజినీరింగ్ విద్యార్థులు (టెకీలు) ఈ సమస్యను ఎదుర్కొంటున్నారు. సరైన జాగ్రత్తలు తీసుకోకపోతే వీరు తెలుగు భాషలో అనర్థులయ్యే ప్రమాదముంది. అందుకని లభించిన ఈ సమయంలో తెలుగు భాష వేగంగా చదవడం, రాయడం సాధన చేయాలి.

గ్రామీణ అభ్యర్థుల్లో చాలామందికి ఇప్పటికీ ఇంగ్లిష్ భాషలో అతి కష్టమ్మీద మార్కులు వస్తున్నాయి. ఇటీవలికాలంలో సర్వీస్ కమిషన్ల ఇంగ్లిష్ ప్రశ్నలు క్లిష్టంగా వస్తున్నాయి. ప్రధానంగా వ్యాకరణం మీద ఆధారపడిన ప్రశ్నలు. అందుకని ఇంగ్లిషులో కూడా క్వాలిఫై అవ్వాలంటే తప్పని సరిగా నిర్దిష్ట సమయాన్ని కేటాయించి భాషపై పట్టు తెచ్చుకోవాల్సిందే. ప్రతిరోజూ రెండు భాషలకూ కనీసం గంట సమయమైనా వెచ్చించాలి. లేకపోతే అసలుకే మోసం వచ్చే ప్రమాదం ఉంది.

● **పేపర్-1లో** మూడు వ్యాసాలు రాయాలి. ఒక్కొక్క వ్యాసాన్ని కనీసం ఎనిమిది వందల పదాల్లో రాయాలి. అభ్యర్థి భాషా పటుత్వం, సమగ్ర విషయావగాహన, భావ వ్యక్తీకరణ, నాయకత్వ లక్షణాలు, పరిష్కార శక్తి మొదలైనవి వ్యాసం ద్వారా పరిశీలిస్తారు. దీన్ని గ్రహించి అందుకు అనుగుణంగా తయారవ్వాలి.. మిగతా పేపర్లలో విషయాన్ని గుర్తుంచుకుని మార్కులు సాధించవచ్చు కానీ వ్యాస రచన అనేది విభిన్నం. ఇందుకోసం నిర్దిష్టమైన ఫార్మాట్‌ను అనుసరించినప్పుడే ఎగ్జామినర్‌ని సంతృప్తి పరచగలుగుతారు. ముఖ్యంగా రిఫ్లెక్టివ్ ఎస్సేలు రాసేటప్పుడు కథనానికి అధిక ప్రాధాన్యమిస్తూ ఆలోచన వ్యక్తీకరించినప్పుడే మార్కులు వస్తాయి. ఇలాంటి విషయాలు దృష్టిలో పెట్టుకుని యోజన, న్యూ ఇండియా సమాచార్, ప్రముఖ దినపత్రికల ఎడిటోరియల్స్ మొదలైనవి చదివి సంపూర్ణ అవగాహన పెంచుకోవాలి.

● **పేపర్-2లో** భారతదేశ, ఆంధ్రప్రదేశ్ చరిత్రలతో పాటు భారతదేశ భౌగోళిక అంశాలు సిలబస్‌గా ఉన్నాయి. సైన్స్, టెక్నాలజీ నేపథ్యమున్న అభ్యర్థులకు కొద్దిగా ఇబ్బందిగానే ఉంటుంది. ఇప్పటివరకు ఛాయిస్ మెథడ్‌లో చదివి ఉన్నట్లయితే ఛాయిస్‌కి అదనంగా మరికొన్ని టాపిక్స్‌ను కూడా చదువుకోడానికి ఈ సమయాన్ని కేటాయించవచ్చు. లేదనుకుంటే వాటినే బలంగా రివిజన్ చేయవచ్చు. భారతదేశ, ఆంధ్రప్రదేశ్ జాగ్రఫీలోని ప్రశ్నలకు తాజా భారత సర్వే, ఆంధ్రప్రదేశ్ సర్వేలను అనుసంధానించుకుని రాస్తే మార్కులు పెరిగే అవకాశం ఉంది.

● **పేపర్-3లో** ప్రధానమైన సమస్య- ప్రశ్నలను సరిగా అర్థం చేసుకోవడం. ప్రశ్న చివరిచ్చే టాగ్‌లను బట్టి సమాధానం రాయాలి. పాలిటీలో సిలబస్ సాధారణమే అయినప్పటికీ ప్రశ్నలను బట్టి ఎగ్జామినర్ ఏం ఆశిస్తున్నాడో విశ్లేషించుకుని రాయటం అవసరం. గవర్నెన్స్‌లో ఉన్న చాప్టర్స్‌ను తాజా విధానాలతో, వర్తమానాంశాలతో అనుసంధానించాలి. అదేవిధంగా ఆర్థిక సంస్కరణ అనంతరం పరిపాలనలో వచ్చిన వివిధ ప్రక్రియలపై, సంస్థలపై మంచి పట్టు ఉండాలి. ముఖ్యంగా నాలుగు, ఐదు చాప్టర్లలో ఉండే అంశాల్ని జాగ్రత్తగా రాయగలిగితే మార్కులు పెరుగుతాయి.

ఎథిక్స్ అండ్ లా అనే విభాగంలో మొదటి మూడు చాప్టర్లు పూర్తిగా సైద్ధాంతిక అంశాలే. అందువల్ల ఆయా విషయాలు రెండు వందల పదాల్లో రాయగలిగిన నేర్పరితనం ఉంటే మంచి మార్కులు సాధించవచ్చు. ఐదో చాప్టర్లో కాన్‌స్టిట్యూషన్ లా పాలిటీలో అంతర్భాగమే కాబట్టి ఆ చాప్టర్‌ని తక్కువ సమయంతో వదులుకోవచ్చు. జీఎస్‌టీ, సైబర్ లా, క్రిమినల్ లా ప్రాథమిక అంశాలపై అవగాహన సరిపోతుంది. ఇటీవలి లేబర్ లాలో వచ్చిన మార్పులూ గమనించుకుంటే మంచిది. ఇప్పటివరకు ఈ అంశాల్ని పకడ్బందీగా చదివి ఉండకపోతే ఈ సమయంలో పట్టు సాధించటం సాధ్యమే కాబట్టి సరైన ప్రణాళికతో ముందుకెళ్లాలి.

● **పేపర్-4** ప్రశ్నలకు మంచి మార్కులు రావాలంటే అనువర్తనం ప్రధానం. ప్రతి విషయాన్నీ భారతదేశం, ఆంధ్రప్రదేశ్ అనే రెండు కోణాల్లో చదివితే సిలబస్‌లోని అన్ని చాప్టర్లూ కవరవుతాయి. ప్రతి పాఠ్యాంశానికి సంబంధించీ బేసిక్స్, స్టాక్ అంశాలు ఇప్పటికే బాగా చదివుంటే ఇబ్బంది లేదు. పట్టు లేకుంటే ఇప్పుడైనా ప్రయత్నించాలి.

వర్తమాన అంశాల నేపథ్యంలో..

ప్రధానంగా వర్తమానంతో అనుసంధానమయ్యే ప్రశ్నలే అధికం. లేదా అలాంటి వర్తమాన అంశాల నేపథ్యంలో ప్రశ్నలుంటాయి. పట్టు సాధించాలనుకుంటే భారత సర్వే 2022-23, బడ్జెట్ 2023- 24, ఆంధ్రప్రదేశ్ ఆర్థిక సర్వే 2022-23, బడ్జెట్ 2023-24లోని అంశాలను కూలంకషంగా అర్థం చేసుకోవాలి. బడ్జెట్ వనరుల సమకూర్పు, వ్యవసాయం, పారిశ్రామిక సేవ, ద్రవ్య వ్యవస్థ, మౌలిక రంగం... ఈ చాప్టర్లన్నీ వర్తమానంతో అనుసంధానించి అధ్యయనం చేయాలి. సర్వే, బడ్జెట్లే కాకుండా వివిధ విధాన నిర్ణయాలు కూడా అధ్యయనం చేసి సమాధానాల్లో మిళితం చేయాలి. ఉదాహరణకు ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక రంగం గురించి రాయాల్సి వస్తే గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమిట్, పారిశ్రామిక విధానం 2023-27 గురించి కూడా పట్టు ఉన్నప్పుడే సంబంధిత ప్రశ్నలకు సంపూర్ణంగా సమాధానాలు ఇవ్వగలుగుతారు. ఒక్క మాటలో చెప్పాలంటే ఎకానమీ సిలబస్‌లో ఉన్న అంశాలకు వర్తమాన ధోరణి జోడిస్తేనే మంచి ఫలితాన్ని సాధించగలుగుతారు. .

● **పేపర్-5లో** శాస్త్ర సాంకేతిక విషయాలపై బేసిక్స్ నుంచి వర్తమానం వరకు ఎక్కడైనా ప్రశ్నలడిగే అవకాశం ఉంది. రెండు, మూడు, నాలుగు, ఐదు, పది మార్కులకు సమాధానం రాసే నైపుణ్యం అవసరం. ఒక ప్రశ్నలోనే నాలుగు ఉప ప్రశ్నలు ఇవ్వవచ్చు. ఫలితంగా నాలుగింటికి సమాధానం ఇచ్చే క్రమంలో మొత్తం సమయాన్ని క్షుప్తంగా సమాధానమిచ్చే ధోరణితో విభజించుకుని రాయాలి. గతంలో చాలామంది అభ్యర్థులు శాస్త్ర సాంకేతిక పేపర్లో ఎక్కువ ప్రశ్నలకు సమాధానం రాయలేని పరిస్థితి కూడా ఏర్పడింది. దానికి కారణం ఉప ప్రశ్నలకు తగిన సమయంలో, తగిన రీతిలో, తగిన పరిమాణంలో రాయలేకపోవటమే!

అందువల్ల సంక్షిప్త సమాధాన ప్రశ్నలు కూడా సాధన చేసినప్పుడే ఇటువంటి పరిస్థితి ఎదురైతే బయటపడవచ్చు. ఈ పేపర్‌లో కూడా సమాధానాలు రాసేటప్పుడు గ్లోబల్ ఉదాహరణలతో పాటు వర్తమాన అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాలి..

– కొడాలి భవానీ శంకర్

1 ప్రిలిమ్స్ అనుభవాల నేపథ్యంలో మెయిన్స్‌లో కూడా సివిల్స్ తరహా ప్రశ్నలు వచ్చే అవకాశం ఉంటుందని భావించవచ్చు. ఆయా ప్రశ్నలు సేకరించుకుని సమాధానాలు సాధన చేయటం శ్రేయస్కరం.

2 సివిల్స్ అభ్యర్థులు స్థానిక పరిజ్ఞానం- భౌగోళిక, చారిత్రక, పరిపాలన, ఆర్థిక, ప్రభుత్వ అంశాలపై పట్టు సాధించాలి. అదేవిధంగా రాష్ట్రస్థాయిలో ప్రశ్నపత్రాలను మూల్యాంకనం చేసేటప్పుడు పాటించే ప్రమాణాలపై అవగాహనతో సమాధానాలు రాయాలి.

3 సమాధానాలను నిర్దిష్ట సమయంలోగా రాసే రైటింగ్ ప్రాక్టీస్ తప్పనిసరిగా చేయాలి. తద్వారా సమయ నిర్వహణ సులభమవుతుంది. వివిధ అంశాలు చక్కగా జ్ఞాపకం ఉంటాయి కూడా.

ఇంటర్ ఒకేషనల్ తర్వాత..?

ఇంటర్మీడియట్ ఒకేషనల్‌లో ఎలక్ట్రీషియన్ కోర్సు పూర్తయ్యింది. ఈ కోర్సు చేసినవారికి ఉన్నత విద్యావకాశాలు ఏముంటాయి?

– ఎ. అభి

■ ఇంటర్మీడియట్ ఒకేషనల్‌లో ఎలక్ట్రికల్ టెక్నీషియన్ కోర్సు పూర్తిచేసినవారికి వివిధ ఉన్నత విద్యావకాశాలు ఉన్నాయి. ఇంటర్మీడియట్ బోర్డు నిర్వహించే బ్రిడ్జి కోర్సులో ఉత్తీర్ణత సాధించి, ఎంసెట్ రాసి ఇంజినీరింగ్ కోర్సులో కానీ, బీఎస్సీలో కానీ చేరవచ్చు.

ఎలాంటి ప్రవేశ పరీక్షా రాయకుండా ఇంటర్ మార్కుల ఆధారంగా పాలిటెక్నిక్ డిప్లొమా రెండో సంవత్సరంలో నేరుగా ప్రవేశం పొందవచ్చు. బ్రిడ్జి కోర్సుతో సంబంధం లేకుండా బీఏ, బీకామ్, బీబీఏ, ఐదు సంవత్సరాల బీఏ ఎల్ఎల్‌బీ/ బీబీఏ ఎల్ఎల్‌బీ/ బీకామ్ ఎల్ఎల్‌బీ లాంటి డిగ్రీ కోర్సుల్లోనూ చేరొచ్చు. నూతన విద్యావిధానం-2020 పూర్తి స్థాయిలోకి అమల్లోకి వస్తే మరిన్ని ఉన్నత విద్యావకాశాలు అందుబాటులో ఉంటాయి.

– ప్రొ. బెల్లంకొండ రాజశేఖర్, కెరియర్ కౌన్సెలర్

ఎయిమ్స్ కేంద్రాల్లో 3055 నర్సింగ్ ఆఫీసర్లు

నర్సింగ్ విద్యను పూర్తిచేసుకున్నవారికి దేశంలోని ప్రముఖ ఆసుపత్రి కేంద్రాల్లో ఉద్యోగం చేసే అవకాశం వచ్చింది. ఎంపికైతే ఆకర్షణీయ వేతనం అందుకోవచ్చు. దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో 3055 నర్సింగ్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థ (ఎయిమ్స్) ప్రకటన వెలువరించింది. బీఎస్సీ నర్సింగ్, జీఎన్ఎం కోర్సులు పూర్తిచేసుకున్నవారు దరఖాస్తు చేసుకోవచ్చు. రాతపరీక్షలో చూపిన ప్రతిభతో నియామకాలు ఉంటాయి. విధుల్లో చేరినవారు మొదటి నెల నుంచే సుమారు రూ.80 వేల వేతనం అందుకోవచ్చు!

పోస్టులను నర్సింగ్ ఆఫీసర్స్ రిక్రూట్‌మెంట్ కామన్ ఎలిజిబిలిటీ టెస్టు (ఎన్ఓఆర్‌సెట్)లో చూపిన ప్రతిభతో భర్తీ చేస్తారు. ఈ పరీక్షలో సాధించిన స్కోరు ఆరు నెలలు లేదా తర్వాత పరీక్ష వరకు చెల్లుతుంది. ఈ వ్యవధిలో ఎయిమ్స్‌ల్లో కొత్త ఖాళీలు ఏర్పడితే ఈ స్కోరు ఆధారంగానే అభ్యర్థులను ఎంపికచేస్తారు. ప్రస్తుతం ఉన్న ఖాళీలు నియామకాలు చేపట్టే సమయానికి పెరగడానికే అవకాశం ఉంది. మొత్తం పోస్టుల్లో 80 శాతం మహిళలకు కేటాయించారు. మిగిలిన 20 శాతం పురుషులతో నింపుతారు.

పరీక్ష ఇలా

దీన్ని 3 గంటల వ్యవధితో నిర్వహిస్తారు. మొత్తం 200 మల్టిపుల్ ఛాయిస్ ప్రశ్నలు వస్తాయి. ఇందులో 180 సబ్జెక్టుకు సంబంధించినవే ఉంటాయి. మిగిలిన 20 జనరల్ నాలెడ్జ్, ఆప్టిట్యూడ్ విభాగాల నుంచి వస్తాయి. ప్రతి ప్రశ్నకు 4 ఆప్షన్లు ఇస్తారు. వాటిలో సరైనదాన్ని గుర్తించాలి. ప్రతి సరైన జవాబుకు ఒక మార్కు. రుణాత్మక మార్కులున్నాయి. తప్పు సమాధానానికి మార్కులో మూడో వంతు తగ్గిస్తారు. పరీక్షలో అర్హత మార్కులు సాధించడం తప్పనిసరి. జనరల్, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులు 50 శాతం, ఓబీసీలు 45, ఎస్సీ, ఎస్టీలు 40 శాతం మార్కులు పొందాలి. దివ్యాంగులైతే వారి కేటగిరీ అనుసరించి 5 శాతం సడలింపు వర్తిస్తుంది. సబ్జెక్టు విభాగంలో అడిగే ప్రశ్నలు బీఎస్సీ నర్సింగ్ నాలుగేళ్ల సిలబస్ నుంచి ఉంటాయి. అందువల్ల ఆ పాఠ్యపుస్తకాలు బాగా చదివితే ఎక్కువ మార్కులు పొందవచ్చు. అలాగే గతంలో నిర్వహించిన పరీక్షల ప్రశ్నపత్రాలు, ఎమ్మెస్సీ నర్సింగ్ ప్రవేశ పరీక్షల్లోని ప్రశ్నలు సాధన చేసినవారు ఎక్కువ మార్కులు పొందవచ్చు.

నియామకాలు

పరీక్షలో అర్హత సాధించినవారి సర్టిఫికెట్లు పరిశీలిస్తారు. అనంతరం మెరిట్, రిజర్వేషన్ల ప్రకారం ఖాళీలకు అనుగుణంగా పోస్టులు కేటాయిస్తారు. ఇలా విధుల్లో చేరినవారిని కేంద్రప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణిస్తారు. వీరికి పే స్కేల్ లెవెల్ 7 ప్రకారం రూ.44,900 మూలవేతనం అందిస్తారు. దీనికి డీఏ, హెచ్ఆర్ఏ అదనంగా ఉంటాయి. అంటే మొదటి నెల నుంచే వీరు సుమారు రూ.80 వేల వేతనం అందుకోవచ్చు. దశలవారీ పదోన్నతులూ ఉంటాయి.

ఎయిమ్స్ కేంద్రాల వారీ ఖాళీల వివరాలు:

బఠిండా 142, భోపాల్ 51, భువనేశ్వర్ 169, బీబీనగర్ 150, బిలాస్‌పూర్ 178, దియోఘర్ 100, గోరఖ్‌పూర్ 121, జోధ్‌పూర్ 300, కల్యాణి 24, మంగళగిరి 117, నాగ్‌పూర్ 87, రాయ్ బరేలీ 77, న్యూదిల్లీ 620, పట్నా 200, రాయ్‌పూర్ 150, రాజ్‌కోట్ 100, రిషికేష్ 289, జమ్మూ 180

అర్హత: బీఎస్సీ నర్సింగ్ / పోస్టు బేసిక్ బీఎస్సీ నర్సింగ్ లేదా జీఎన్ఎం తోపాటు కనీసం 50 పడకల ఆసుపత్రిలో రెండేళ్ల పని అనుభవం. **వయసు:** 30 ఏళ్లలోపు ఉండాలి. ఎస్సీ, ఎస్టీలకు ఐదేళ్లు; ఓబీసీలకు మూడేళ్లు, దివ్యాంగులకు పదేళ్లు సడలింపులు వర్తిస్తాయి. **ఆన్‌లైన్ దరఖాస్తులు:** మే 5 సాయంత్రం 5 వరకు స్వీకరిస్తారు. **దరఖాస్తు ఫీజు:** జనరల్, ఓబీసీలకు రూ.3000. ఎస్సీ, ఎస్టీ, ఈడబ్ల్యూఎస్ రూ.2400. దివ్యాంగులు ఫీజు చెల్లించన వసరం లేదు. **ఆన్‌లైన్ పరీక్ష తేదీ:** జూన్ 3

వెబ్‌సైట్: https://aiimsexams.ac.in/

నోటిఫికేషన్స్

ప్రభుత్వ ఉద్యోగాలు

సిపెట్‌లో 38 టెక్నికల్ అసిస్టెంట్, ఏఎస్‌టీలు

చెన్నైలోని సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెట్రోకెమికల్స్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ, డిపార్ట్‌మెంట్ ఆఫ్ కెమికల్ అండ్ పెట్రోకెమికల్స్ దేశవ్యాప్తంగా సిపెట్ కేంద్రాల్లో 38 పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

1. అసిస్టెంట్ టెక్నికల్ ఆఫీసర్(స్కిల్ డెవలప్‌మెంట్/ ప్రాసెసింగ్/ టెస్టింగ్/ డిజైన్/ టూల్ రూమ్/ క్యాడ్ / క్యామ్): 10
2. అసిస్టెంట్ ఆఫీసర్ (ఎఫ్ అండ్ ఎ): 01
3. టెక్నికల్ అసిస్టెంట్ గ్రేడ్-3 (టూల్ రూమ్/ టెస్టింగ్/ ప్రాసెసింగ్/ డిజైన్ (క్యాడ్ క్యామ్‌సీఏఈ)): 20
4. అడ్మినిస్ట్రేటివ్ అసిస్టెంట్ గ్రేడ్-3: 03
5. అకౌంట్స్ అసిస్టెంట్ గ్రేడ్-3: 4

అర్హత: సంబంధిత విభాగంలో ఐటీఐ/ డిప్లొమా/డిగ్రీ/ పీజీ+ పని అనుభవం.
ఎంపిక: రాత, నైపుణ్య పరీక్షల ఆధారంగా.
ధరఖాస్తు ఫీజు: లేదు.
దరఖాస్తు: ఆఫ్‌లైన్ దరఖాస్తులను 'డైరెక్టర్ (అడ్మినిస్ట్రేషన్), సిపెట్ ప్రధాన కార్యాలయం, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై' చిరునామాకు పంపించాలి.
దరఖాస్తుకు చివరి తేదీ: 29-05-2023.
వెబ్‌సైట్: https://www.cipet.gov.in

అణుశక్తి విభాగంలో జూనియర్ పర్చేజ్ అసిస్టెంట్‌లు

ముంబయిలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ అటామిక్ ఎనర్జీ, డైరెక్టరేట్ ఆఫ్ పర్చేజ్ అండ్ స్టోర్స్ 65 జూనియర్ పర్చేజ్ అసిస్టెంట్/జూనియర్ స్టోర్ కీపర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: కనీసం 60% మార్కులతో బీఎస్సీ లేదా బీకాం లేదా డిప్లొమా (మెకానికల్ ఇంజినీరింగ్/ఎలక్ట్రికల్/ ఎలక్ట్రానిక్స్/ కంప్యూటర్ సైన్స్).
వయసు: 18 నుంచి 27 సంవత్సరాల మధ్య ఉండాలి.
ఎంపిక: ఆబ్జెక్టివ్ టైప్ టెస్ట్, డిస్క్రిప్టివ్ టైప్ టెస్ట్, మెడికల్ ఎగ్జామినేషన్, డాక్యుమెంట్ వెరిఫికేషన్ ఆధారంగా.
దరఖాస్తు రుసుము: రూ.200 (ఎస్సీ/ ఎస్టీ, మహిళలు, మాజీ సైనికులు, దివ్యాంగులకు ఫీజు మినహాయించారు).
ఆన్‌లైన్ దరఖాస్తులు ప్రారంభం: 22-04-2023.
ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేదీ: 15-05-2023.
ఆబ్జెక్టివ్, డిస్క్రిప్టివ్ పరీక్షల తేదీలు: జూన్ రెండో వారం.
వెబ్‌సైట్: https://dpsdae.formflix.in/index.php

నైసర్, భువనేశ్వర్‌లో టెక్నికల్ పోస్టులు

భువనేశ్వర్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రిసెర్చ్ (నైసర్) 19 పోస్టుల భర్తీకి ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.

● సైంటిఫిక్ అసిస్టెంట్-సి (క్రయోజెనిక్/ కంప్యూటర్/ యానిమల్ హౌస్/ కెమిస్ట్రీ/ బయాలజీ/ ఈపీఏస్/ ఐఎస్): 09
● సైంటిఫిక్ అసిస్టెంట్-బి (ఎలక్ట్రానిక్స్/ మెకానికల్/ కంప్యూటర్/ సివిల్): 05
● టెక్నీషియన్-సి (మెషినిస్ట్/ కంప్యూటర్/ లైబ్రరీ): 03
● టెక్నీషియన్-బి (కెమిస్ట్రీ/ బయాలజీ): 02

అర్హతలు: పోస్టును అనుసరించి కనీసం 60% మార్కులతో పదో తరగతి, 12వ తరగతి, డిప్లొమా, బీఎస్సీతో పాటు పని అనుభవం ఉండాలి.
ఎంపిక: పోస్టును అనుసరించి రాత పరీక్ష, ట్రేడ్ టెస్ట్, పర్సనల్ ఇంటర్వ్యూ ఆధారంగా.
దరఖాస్తు రుసుము: రూ.500 (ఎస్సీ, ఎస్టీ, మాజీ సైనికులు, దివ్యాంగులు, మహిళలకు ఫీజు మినహాయించారు).
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 29.05.2023.
వెబ్‌సైట్: https://www.niser.ac.in/

ప్రవేశాలు

నైసర్, భువనేశ్వర్‌లో ఎంఎస్సీ ప్రోగ్రాం

భువనేశ్వర్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రిసెర్చ్(నైసర్), సెంటర్ ఫర్ మెడికల్ అండ్ రేడియేషన్ ఫిజిక్స్ 2023-24 విద్యాసంవత్సరానికి ఎంఎస్సీలో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.

● **ఎంఎస్సీ (మెడికల్ అండ్ రేడియోలాజికల్ ఫిజిక్స్)**

కోర్సు వ్యవధి: రెండేళ్లు, ఏడాది ఇంటర్న్‌షిప్.
మొత్తం సీట్లు: 10
అర్హత: కనీసం 60 శాతం మార్కులతో ఫిజిక్స్ ప్రధాన సబ్జెక్టుగా బీఎస్సీ. జామ్ 2023/ జెస్ట్ 2023 స్కోరు సాధించి ఉండాలి.
సీట్ల కేటాయింపు: జామ్ 2023/ జెస్ట్ 2023 స్కోరు, ఇంటర్వ్యూ ఆధారంగా.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 15-05-2023.
పరీక్ష/ ఇంటర్వ్యూకు ఎంపికైన అభ్యర్థుల జాబితా వెల్లడి: 31-05-2023. **పరీక్ష/ ఇంటర్వ్యూ తేదీలు:** 03-07-2023 నుంచి 06-07-2023 వరకు.
వెబ్‌సైట్: https://www.niser.ac.in/

అప్రెంటిస్‌షిప్

ఎన్‌హెచ్‌పీసీ లిమిటెడ్‌లో అప్రెంటిస్ ట్రైనీ ఖాళీలు

ఉత్తరాఖండ్ రాష్ట్రం తనక్‌పూర్ పవర్ స్టేషన్‌లోని ఎన్‌హెచ్‌పీసీ లిమిటెడ్ వివిధ ట్రేడుల్లో ఏడాది అప్రెంటిస్‌షిప్ శిక్షణకు దరఖాస్తులు కోరుతోంది.
అప్రెంటిస్ ట్రైనీ: 45 పోస్టులు
ట్రేడ్: మెకానిక్ (ఎంపీ), సీవోపీఏ, ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, ఎలక్ట్రానిక్, వెల్డర్, వైర్‌మ్యాన్, కార్పెంటర్, మేసన్. **అర్హత:** పదో తరగతి, ఐటీఐ. 2019, 2020, 2021, 2022లో ఐటీఐ ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: 10.04.2023 నాటికి 18 నుంచి 25 సంవత్సరాల మధ్య ఉండాలి. **ఎంపిక:** ఐటీఐలో సాధించిన మార్కుల ఆధారంగా.
అప్రెంటిస్‌షిప్ పోర్టల్‌లో వివరాల నమోదుకు చివరి తేదీ: 03.05.2023.
పోస్టుద్వారా దరఖాస్తులు స్వీకరించడానికి చివరి తేదీ: 15.05.2023.
వెబ్‌సైట్: http://www.nhpcindia.com/home.aspx

ఇంటర్న్‌షిప్‌లు

విజయవాడలో గ్రాఫిక్ డిజైన్ అండ్ డిజిటల్ మార్కెటింగ్

సంస్థ: సక్సీడో
స్టైపెండ్: నెలకు రూ.2,000-5,000
దరఖాస్తు గడువు: ఏప్రిల్ 20
అర్హతలు: గ్రాఫిక్ డిజైన్ అండ్ డిజిటల్ మార్కెటింగ్ నైపుణ్యం, ఆసక్తి ఉన్న విద్యార్థులు
internshala.com/i/3c966d

సోషల్ వర్క్

సంస్థ: స్వేచ్ఛా ఏపీ
స్టైపెండ్: నెలకు రూ.5,000
దరఖాస్తు గడువు: ఏప్రిల్ 19
అర్హతలు: ఎంఎస్-ఆఫీస్, టీచింగ్ నైపుణ్యాలు
internshala.com/i/edebec

విశాఖపట్నం, హైదరాబాద్‌లో ఐఓటీ/ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్

సంస్థ: ఇన్నోవేషన్ డిజైన్ కోషెంట్
స్టైపెండ్: నెలకు రూ.10,000 **దరఖాస్తు గడువు:** ఏప్రిల్ 19
అర్హతలు: అడ్వినో, ఏఆర్ఎం మైక్రోకంట్రోలర్, సీ++ ప్రోగ్రామింగ్, సీ ప్రోగ్రామింగ్, ఈగిల్, ఎంబెడెడ్ సిస్టమ్స్, ఐఓటీ, మెషీన్ లెర్నింగ్, పీసీబీ డిజైన్, ఫైతాన్, రాస్‌బెర్రీ పీఐ నైపుణ్యాలు
internshala.com/i/b91de3

విశాఖపట్నం, విజయవాడలో బిజినెస్ డెవలప్‌మెంట్ (సేల్స్)

సంస్థ: అర్బన్ కంపెనీ
స్టైపెండ్: నెలకు రూ.18,000
దరఖాస్తు గడువు: ఏప్రిల్ 19
అర్హతలు: ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడం, ఎంఎస్-ఎక్సెల్, ఎంఎస్-పవర్‌పాయింట్, ఆపరేషన్స్, సేల్స్ అండ్ మార్కెటింగ్ నైపుణ్యాలు
internshala.com/i/29f3e8

గురుకుల కొలువులు గెల్చుకోండి ఇలా!

తెలంగాణ రాష్ట్రంలోని గురుకులాల్లో ఉద్యోగాల భర్తీ జరగబోతోంది. మొత్తం 9231 పోస్టులకుగాను.. గురుకుల విద్యాసంస్థల నియామక బోర్డు 9 నోటిఫికేషన్లను విడివిడిగా విడుదల చేసింది.

గ్రాడ్యుయేట్ టీచర్ పోస్టులు 4,020 ఉండగా.. ఈనెల 28 నుంచి మే 27 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించనున్నారు.

- డిగ్రీ కళాశాలల్లో మొత్తం 868 పోస్టులున్నాయి. అన్ని వివరాలతో 17న పూర్తిస్థాయి నోటిఫికేషన్ విడుదల కానుంది. ఈ నెల 17 నుంచి మే 17 వరకు అభ్యర్థుల నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరించనున్నారు.
- జూనియర్ కళాశాలల్లో 2008 (జూనియర్ లెక్చరర్, ఫిజికల్ డైరెక్టర్/ లైబ్రేరియన్) పోస్టులకు ఈ నెల 17 నుంచి మే 17 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవచ్చు.
- పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్ ఉద్యోగాల్లో మొత్తం 1276 పోస్టులకు ఏప్రిల్ 24 నుంచి మే 24 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించనున్నారు.
- మూడు గురుకుల సొసైటీల్లోని పాఠశాలల్లో 434 లైబ్రేరియన్ పోస్టులకు ఏప్రిల్ 24 నుంచి మే 24 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఫిజికల్ డైరెక్టర్ పోస్టులు 275 ఉండగా.. వీటికి కూడా పైతేదీల్లోనే దరఖాస్తులు స్వీకరించనున్నారు. ఆర్ట్ టీచర్, డ్రాయింగ్ టీచర్ పోస్టులు 134 ఉన్నాయి. క్రాఫ్ట్ టీచర్, క్రాఫ్ట్ ఇన్‌స్ట్రక్టర్ పోస్టులు 92.. మ్యూజిక్ టీచర్ పోస్టులు 124 ఉన్నాయి.

ఏ పోస్టు?	ఎన్ని ఖాళీలు?
1. డిగ్రీ లెక్చరర్ పీడీ, లైబ్రేరియన్	868
2. జూనియర్ లెక్చరర్, లైబ్రేరియన్, ఫిజికల్ డైరెక్టర్	2008
3. పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్లు (పీజీటీ)	1276
4. ట్రెయిన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్లు (టీజీటీ)	4020
5. లైబ్రేరియన్ స్కూల్	434
6. ఫిజికల్ డైరెక్టర్స్ ఇన్ స్కూల్	275
7. డ్రాయింగ్ టీచర్లు, ఆర్ట్ టీచర్లు	134
8. క్రాఫ్ట్ ఇన్‌స్ట్రక్టర్, క్రాఫ్ట్ టీచర్లు	92
9. మ్యూజిక్ టీచర్లు	124

అర్హతలుంటే ఒకటికి మించి..

ఈ నోటిఫికేషన్లు అన్నీ జనరల్ స్టడీస్‌తో పాటు ఒకటి లేదా రెండు సబ్జెక్టుల జ్ఞానాన్ని పరిశీలించే పరీక్ష లకు చెందినవి. అంటే జనరల్ స్టడీస్‌తో పాటు ఒకటి లేదా రెండు సబ్జెక్టుల పరిజ్ఞానాన్ని పరిశీలించే విధంగా సిలబస్ ఉంటుంది.

- తగిన అర్హతలు ఉండటం వల్ల కొంతమంది అభ్యర్థులు ఒకటికి మించిన నోటిఫికేషన్లకు స్పందించే అవకాశం ఉంటుంది. ఇటువంటి సందర్భాల్లో వారి వారి సామర్థ్యాలను బట్టి ఎన్ని అవకాశాలుంటే అన్ని అవకాశాలనూ వినియోగించుకునే ఆలోచన మంచిది. అంటే ఆయా పోటీ పరీక్షలు మెరుగ్గా రాసేందుకు సంసిద్ధం కావాలి.
- అదే సందర్భంలో రోస్టర్ పాయింట్ల ప్రకారం పోస్టులు ఎన్ని ఉన్నాయి అనేది కూడా ఒక ప్రధానమైన ఆలోచనగా ఉండాలి. ఒకటి లేదా రెండు పోస్టుల కంటే ఎక్కువ పోస్టులున్న నోటిఫికేషన్‌కు సిద్ధపడ్డమే తెలివైన నిర్ణయం.
- ఇప్పటికే గ్రూప్-2, గ్రూప్-1 పరీక్షలకు ప్రిపేర్ అవుతూవుంటే అక్కడ చదివిన జనరల్ స్టడీస్ ఇక్కడ కూడా ఉపయుక్తమే. కాబట్టి మిగిలిన పేపర్లపై దృష్టి పెట్టడం మంచిది.
- అయితే ప్రస్తుత నోటిఫికేషన్లలో పోస్టుల సంఖ్య తక్కువగా ఉన్నా, లేదా గ్రూప్ 1, 2లపై అధిక అపేక్ష ఉన్నా గ్రూప్స్ పరీక్షలకు సంసిద్ధమవడమే సమయానుకూల నిర్ణయం అవుతుంది.

ఇంగ్లిష్‌పై పట్టు తప్పనిసరి

- తెలంగాణ పోటీ పరీక్షల్లో ఇంగ్లిషు భాషపై ప్రశ్నలను జనరల్ స్టడీస్‌లో భాగంగా అడుగుతున్నారు. వంద మార్కుల ప్రశ్నపత్రంలో కూడా 10 మార్కుల వరకు అడిగే అవకాశం ఉంది. అందువల్ల అంతిమ పోటీలో నిలబడాలనుకుంటే ఇంగ్లిష్ భాషపై పట్టు సాధించటం చాలా అవసరం. ముఖ్యంగా గ్రామీణ అభ్యర్థులు ఎటువంటి నిర్లక్ష్యం చేయకుండా ఈ ప్రయత్నం చేయాలి. పట్టణ అభ్యర్థులకు కూడా సాధారణంగా స్పోకెన్ ఇంగ్లిష్‌లో పట్టు ఉంటుంది గానీ వ్యాకరణంపై పెద్దగా అవగాహన ఉండటం లేదు. ఈ లోపాలను గుర్తించి అభ్యర్థులు ఇంగ్లిష్ భాషపై తగిన పట్టు సాధించటం అవసరం. గురుకులాల నోటిఫికేషన్లలో జనరల్ స్టడీస్‌లో ఇంగ్లిష్ భాషపై 10కి పైన ప్రశ్నలు వచ్చినా ఎదుర్కొనే స్థాయిలో సన్నద్ధత పెంచుకోవాలి.

జనరల్ స్టడీస్ మార్కులే కీలకం

- ఇలాంటి సబ్జెక్టు ప్రత్యేక పరీక్షల్లో మెరిట్ అభ్యర్థులందరికీ సబ్జెక్టుల్లో దాదాపుగా సమాన మార్కులే వస్తాయి. అయితే జనరల్ స్టడీస్‌లో వచ్చే మార్కులు అంతిమంగా ఉద్యోగ ఎంపికకు దోహదపడే అవకాశాలు ఎక్కువ.
- అందువల్ల సబ్జెక్టులపై పూర్తిస్థాయి కమాండ్ వచ్చినప్పుడు మాత్రమే కాదు, జనరల్ స్టడీస్‌కి మిగతా సబ్జెక్టులతో పాటు సమ ప్రాధాన్యం ఇవ్వాల్సిందే.
- చాలామంది ఈ పరీక్షలపై అవగాహన లేక జనరల్ స్టడీస్ మహా సముద్రమని నిర్లక్ష్యం చేస్తూ సబ్జెక్టు పేపర్లపైనే అధిక దృష్టి పెడుతున్నారు. ఇది సరైన నిర్ణయం కాదు.
- కచ్చితంగా జనరల్ స్టడీస్‌లో ఉండే సిలబస్ చాలా ఎక్కువే అయినప్పటికీ సరైన ప్రణాళికతో ముందుకెళ్తే దీనిలో మంచి మార్కులు సాధించవచ్చు. అంతిమంగా ఉద్యోగానికి ఎంపిక కావచ్చు.
- జనరల్ స్టడీస్ సిలబస్ అంశాలు ప్రిపేర్ అయ్యేటప్పుడు తాజాగా ప్రశ్నల ధోరణిలో వస్తున్న మార్పులను ముందుగా అర్థం చేసుకోవాలి. ఆపై ఒక్కొక్క విభాగాన్ని అవసరమైనంత లోతుగా చదవాల్సి ఉంటుంది.

ఊగిసలాట వద్దు

- రాబోయే గ్రూప్-1 ప్రిలిమ్స్, గ్రూప్-2, 4 లాంటి పరీక్షలకు ఇప్పటికే సిద్ధపడిన అభ్యర్థులు ఇవి రాయాలా వద్దా అనే మీమాంసతో సతమతం అవ్వాల్సిన అవసరం లేదు. తాజా గురుకుల నోటిఫికేషన్లలో పెద్ద సంఖ్యలో ఉద్యోగాలు ఉన్నాయి. సంబంధిత సబ్జెక్టుల్లో అర్హులైన అభ్యర్థులు తక్కువగా ఉండే అవకాశం ఉన్నందువల్ల ఈ పరీక్షలపైన దృష్టి పెట్టడం సరైన నిర్ణయమే అవుతుంది.
- పరీక్ష స్థాయిని బట్టి ఆయా సబ్జెక్టుల్లో ప్రిపేర్ అవ్వాల్సిన లోతును నిర్ణయించుకోవచ్చు. ఉదాహరణకు డిగ్రీ లెక్చరర్స్, జూనియర్ లెక్చరర్స్‌లో పెడగాజి సిలబస్‌గా ఉంది. డిగ్రీ లెక్చరర్స్ పరీక్షలో అడిగే ప్రశ్నల స్థాయి జూనియర్ లెక్చరర్ ప్రశ్నల స్థాయి కంటే అధికంగా ఉండవచ్చు. అదే సందర్భంలో పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్స్ పరీక్షలు కొంత సులభంగా ఉండవచ్చు. కాబట్టి పరీక్ష స్థాయిలను బట్టి సంబంధిత అంశాల్లో లోతుగా, విస్తృతంగా చదవాలి. ఇదే సూత్రం జనరల్ స్టడీస్ విషయంలో కూడా వర్తిస్తుంది.
- అన్ని పరీక్షల్లో జనరల్ స్టడీస్ ఒక పేపర్ అయినప్పటికీ దానిలో ఉన్న సిలబస్ విభాగాలు కొన్ని ఉద్యోగాలకు తగ్గించారు. పూర్తిస్థాయి నోటిఫికేషన్ వెలువడిన తర్వాత సిలబస్‌ను క్షుణ్ణంగా పరిశీలించుకుని జనరల్ స్టడీస్ ప్రిపరేషన్‌కు సిద్ధపడటం సరైన ప్రణాళిక అవుతుంది.

– కొడాలి భవానీ శంకర్

ఇంటర్ ఒకేషనల్ తర్వాత..?

ఇంటర్మీడియట్ ఒకేషనల్‌లో ఎలక్ట్రీషియన్ కోర్సు పూర్తయ్యింది. ఈ కోర్సు చేసినవారికి ఉన్నత విద్యావకాశాలు ఏముంటాయి?

– ఎ. అభి



ఇంటర్మీడియట్ ఒకేషనల్‌లో ఎలక్ట్రికల్ టెక్నీషియన్ కోర్సు పూర్తిచేసినవారికి వివిధ ఉన్నత విద్యావకాశాలు ఉన్నాయి. ఇంటర్మీడియట్ బోర్డు నిర్వహించే బ్రిడ్జి కోర్సులో ఉత్తీర్ణత సాధించి, ఎంసెట్ రాసి ఇంజినీరింగ్ కోర్సులో కానీ, బీఎస్సీలో కానీ చేరవచ్చు.

ఎలాంటి ప్రవేశ పరీక్షా రాయకుండా ఇంటర్ మార్కుల ఆధారంగా పాలిటెక్నిక్ డిప్లొమా రెండో సంవత్సరంలో నేరుగా ప్రవేశం పొందవచ్చు. బ్రిడ్జి కోర్సుతో సంబంధం లేకుండా బీఏ, బీకామ్, బీబీఏ, ఐదు సంవత్సరాల బీఏ ఎల్ఎల్బీ/ బీబీఏ ఎల్ఎల్బీ/ బీకామ్ ఎల్ఎల్బీ లాంటి డిగ్రీ కోర్సుల్లోనూ చేరొచ్చు. నూతన విద్యావిధానం-2020 పూర్తి స్థాయిలోకి అమల్లోకి వస్తే మరిన్ని ఉన్నత విద్యావకాశాలు అందుబాటులో ఉంటాయి.

– ప్రొ. వెల్లంకొండ రాజశేఖర్, కెరియర్ కౌన్సెలర్

నర్సింగ్ విద్యను పూర్తిచేసుకున్నవారికి దేశంలోని ప్రముఖ ఆసుపత్రి కేంద్రాల్లో ఉద్యోగం చేసే అవకాశం వచ్చింది. ఎంపికైతే ఆకర్షణీయ వేతనం అందుకోవచ్చు. దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో 3055 నర్సింగ్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థ (ఎయిమ్స్) ప్రకటన వెలువరించింది. బీఎస్సీ నర్సింగ్, జీఎన్ఎం కోర్సులు పూర్తిచేసుకున్నవారు దరఖాస్తు చేసుకోవచ్చు. రాతపరీక్షలో చూపిన ప్రతిభతో నియామకాలు ఉంటాయి. విధుల్లో చేరినవారు మొదటి నెల నుంచే సుమారు రూ.80 వేల వేతనం అందుకోవచ్చు!

ఎయిమ్స్ కేంద్రాల్లో 3055 నర్సింగ్ ఆఫీసర్లు

పోస్టులను నర్సింగ్ ఆఫీసర్స్ రిక్రూట్‌మెంట్ కామన్ ఎలిజిబిలిటీ టెస్టు (ఎన్ఓఆర్‌సెట్)లో చూపిన ప్రతిభతో భర్తీ చేస్తారు. ఈ పరీక్షలో సాధించిన స్కోరు ఆరు నెలలు లేదా తర్వాత పరీక్ష వరకు చెల్లుతుంది. ఈ వ్యవధిలో ఎయిమ్స్‌ల్లో కొత్త ఖాళీలు ఏర్పడితే ఈ స్కోరు ఆధారంగానే అభ్యర్థులను ఎంపికచేస్తారు. ప్రస్తుతం ఉన్న ఖాళీలు నియామకాలు చేపట్టే సమయానికి పెరగడానికే అవకాశం ఉంది. మొత్తం పోస్టుల్లో 80 శాతం మహిళలకు కేటాయించారు. మిగిలిన 20 శాతం పురుషులతో నింపుతారు.

పరీక్ష ఇలా

దీన్ని 3 గంటల వ్యవధితో నిర్వహిస్తారు. మొత్తం 200 మల్టిపుల్ ఛాయిస్ ప్రశ్నలు వస్తాయి. ఇందులో 180 సబ్జెక్టుకు సంబంధించినవే ఉంటాయి. మిగిలిన 20 జనరల్ నాలెడ్జ్, ఆప్టిట్యూడ్ విభాగాల నుంచి వస్తాయి. ప్రతి ప్రశ్నకు 4 ఆప్షన్లు ఇస్తారు. వాటిలో సరైనదాన్ని గుర్తించాలి. ప్రతి సరైన జవాబుకు ఒక మార్కు. రుణాత్మక మార్కులున్నాయి. తప్పు సమాధానానికి మార్కులో మూడో వంతు తగ్గిస్తారు. పరీక్షలో అర్హత మార్కులు సాధించడం తప్పనిసరి. జనరల్, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులు 50 శాతం, ఓబీసీలు 45, ఎస్సీ, ఎస్టీలు 40 శాతం మార్కులు పొందాలి. దివ్యాంగులైతే వారి కేటగిరీ అనుసరించి 5 శాతం సడలింపు వర్తిస్తుంది. సబ్జెక్టు విభాగంలో అడిగే ప్రశ్నలు బీఎస్సీ నర్సింగ్ నాలుగేళ్ల సిలబస్ నుంచి ఉంటాయి. అందువల్ల ఆ పాఠ్యపుస్తకాలు బాగా చదివితే ఎక్కువ మార్కులు పొందవచ్చు. అలాగే గతంలో నిర్వహించిన పరీక్షల ప్రశ్నపత్రాలు, ఎమ్మెస్సీ నర్సింగ్ ప్రవేశ పరీక్షల్లోని ప్రశ్నలు సాధన చేసినవారు ఎక్కువ మార్కులు పొందవచ్చు.

నియామకాలు

పరీక్షలో అర్హత సాధించినవారి సర్టిఫికెట్లు పరిశీలిస్తారు. అనంతరం మెరిట్, రిజర్వేషన్ల ప్రకారం ఖాళీలకు అనుగుణంగా పోస్టులు కేటాయిస్తారు. ఇలా విధుల్లో చేరినవారిని కేంద్రప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణిస్తారు. వీరికి పే స్కేల్ లెవెల్ 7 ప్రకారం రూ.44,900 మూలవేతనం అందిస్తారు. దీనికి డీఏ, హెచ్ఆర్ఏ అదనంగా ఉంటాయి. అంటే మొదటి నెల నుంచే వీరు సుమారు రూ.80 వేల వేతనం అందుకోవచ్చు. దశలవారీ పదోన్నతులూ ఉంటాయి.

ఎయిమ్స్ కేంద్రాల వారీ ఖాళీల వివరాలు:

బఠిండా 142, భోపాల్ 51, భువనేశ్వర్ 169, బీబీనగర్ 150, బిలాస్‌పూర్ 178, దియోఘర్ 100, గోరఖ్‌పూర్ 121, జోధ్‌పూర్ 300, కల్యాణి 24, మంగళగిరి 117, నాగ్‌పూర్ 87, రాయ్ బరేలీ 77, న్యూదిల్లీ 620, పట్నా 200, రాయ్‌పూర్ 150, రాజ్‌కోట్ 100, రిషికేష్ 289, జమ్మూ 180

అర్హత: బీఎస్సీ నర్సింగ్ / పోస్టు బేసిక్ బీఎస్సీ నర్సింగ్ లేదా జీఎన్ఎం తోపాటు కనీసం 50 పడకల ఆసుపత్రిలో రెండేళ్ల పని అనుభవం. **వయసు:** 30 ఏళ్లలోపు ఉండాలి. ఎస్సీ, ఎస్టీలకు ఐదేళ్లు; ఓబీసీలకు మూడేళ్లు, దివ్యాంగులకు పదేళ్లు సడలింపులు వర్తిస్తాయి. **ఆన్‌లైన్ దరఖాస్తులు:** మే 5 సాయంత్రం 5 వరకు స్వీకరిస్తారు. **దరఖాస్తు ఫీజు:** జనరల్, ఓబీసీలకు రూ.3000. ఎస్సీ, ఎస్టీ, ఈడబ్ల్యూఎస్ రూ.2400. దివ్యాంగులు ఫీజు చెల్లించన వసరం లేదు. **ఆన్‌లైన్ పరీక్ష తేదీ:** జూన్ 3

వెబ్‌సైట్: https://aiimsexams.ac.in/

నోటిఫికేషన్స్

ప్రభుత్వ ఉద్యోగాలు

సిపెట్‌లో 38 టెక్నికల్ అసిస్టెంట్, ఏఎస్‌టీలు

చెన్నైలోని సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెట్రోకెమికల్స్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ, డిపార్ట్‌మెంట్ ఆఫ్ కెమికల్ అండ్ పెట్రోకెమికల్స్ దేశవ్యాప్తంగా సిపెట్ కేంద్రాల్లో 38 పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

1. అసిస్టెంట్ టెక్నికల్ ఆఫీసర్(స్కిల్ డెవలప్‌మెంట్/ ప్రాసెసింగ్/ టెస్టింగ్/ డిజైన్/ టూల్ రూమ్/ క్యాడ్ / క్యామ్): 10
2. అసిస్టెంట్ ఆఫీసర్ (ఎఫ్ అండ్ ఎ): 01
3. టెక్నికల్ అసిస్టెంట్ గ్రేడ్-3 (టూల్ రూమ్/ టెస్టింగ్/ ప్రాసెసింగ్/ డిజైన్ (క్యాడ్ క్యామ్‌సీఏఈ)): 20
4. అడ్మినిస్ట్రేటివ్ అసిస్టెంట్ గ్రేడ్-3: 03
5. అకౌంట్స్ అసిస్టెంట్ గ్రేడ్-3: 4

అర్హత: సంబంధిత విభాగంలో ఐటీఐ/ డిప్లొమా/డిగ్రీ/ పీజీ+ పని అనుభవం.
ఎంపిక: రాత, నైపుణ్య పరీక్షల ఆధారంగా.
ధరఖాస్తు ఫీజు: లేదు.
దరఖాస్తు: ఆఫ్‌లైన్ దరఖాస్తులను 'డైరెక్టర్ (అడ్మినిస్ట్రేషన్), సిపెట్ ప్రధాన కార్యాలయం, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై' చిరునామాకు పంపించాలి.
దరఖాస్తుకు చివరి తేదీ: 29-05-2023.
వెబ్‌సైట్: https://www.cipet.gov.in

అణుశక్తి విభాగంలో జూనియర్ పర్చేజ్ అసిస్టెంట్‌లు

ముంబయిలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ అటామిక్ ఎనర్జీ, డైరెక్టరేట్ ఆఫ్ పర్చేజ్ అండ్ స్టోర్స్ 65 జూనియర్ పర్చేజ్ అసిస్టెంట్/జూనియర్ స్టోర్ కీపర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: కనీసం 60% మార్కులతో బీఎస్సీ లేదా బీకాం లేదా డిప్లొమా (మెకానికల్ ఇంజినీరింగ్/ఎలక్ట్రికల్/ ఎలక్ట్రానిక్స్/ కంప్యూటర్ సైన్స్).
వయసు: 18 నుంచి 27 సంవత్సరాల మధ్య ఉండాలి.
ఎంపిక: ఆబ్జెక్టివ్ టైప్ టెస్ట్, డిస్క్రిప్టివ్ టైప్ టెస్ట్, మెడికల్ ఎగ్జామినేషన్, డాక్యుమెంట్ వెరిఫికేషన్ ఆధారంగా.
దరఖాస్తు రుసుము: రూ.200 (ఎస్సీ/ ఎస్టీ, మహిళలు, మాజీ సైనికులు, దివ్యాంగులకు ఫీజు మినహాయించారు).
ఆన్‌లైన్ దరఖాస్తులు ప్రారంభం: 22-04-2023.
ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేదీ: 15-05-2023.
ఆబ్జెక్టివ్, డిస్క్రిప్టివ్ పరీక్షల తేదీలు: జూన్ రెండో వారం.
వెబ్‌సైట్: https://dpsdae.formflix.in/index.php

నైసర్, భువనేశ్వర్‌లో టెక్నికల్ పోస్టులు

భువనేశ్వర్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రిసెర్చ్ (నైసర్) 19 పోస్టుల భర్తీకి ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.

- సైంటిఫిక్ అసిస్టెంట్-సి (క్రయోజెనిక్/ కంప్యూటర్/ యానిమల్ హౌస్/ కెమిస్ట్రీ/ బయాలజీ/ ఈపీఏస్/ ఐఎస్): 09
- సైంటిఫిక్ అసిస్టెంట్-బి (ఎలక్ట్రానిక్స్/ మెకానికల్/ కంప్యూటర్/ సివిల్): 05
- టెక్నీషియన్-సి (మెషినిస్ట్/ కంప్యూటర్/ లైబ్రరీ): 03
- టెక్నీషియన్-బి (కెమిస్ట్రీ/ బయాలజీ): 02

అర్హతలు: పోస్టును అనుసరించి కనీసం 60% మార్కులతో పదో తరగతి, 12వ తరగతి, డిప్లొమా, బీఎస్సీతో పాటు పని అనుభవం ఉండాలి.
ఎంపిక: పోస్టును అనుసరించి రాత పరీక్ష, ట్రేడ్ టెస్ట్, పర్సనల్ ఇంటర్వ్యూ ఆధారంగా.
దరఖాస్తు రుసుము: రూ.500 (ఎస్సీ, ఎస్టీ, మాజీ సైనికులు, దివ్యాంగులు, మహిళలకు ఫీజు మినహాయించారు).
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 29.05.2023.
వెబ్‌సైట్: https://www.niser.ac.in/

ప్రవేశాలు

నైసర్, భువనేశ్వర్‌లో ఎంఎస్సీ ప్రోగ్రాం

భువనేశ్వర్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రిసెర్చ్(నైసర్), సెంటర్ ఫర్ మెడికల్ అండ్ రేడియేషన్ ఫిజిక్స్ 2023-24 విద్యాసంవత్సరానికి ఎంఎస్సీలో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.

- **ఎంఎస్సీ (మెడికల్ అండ్ రేడియోలాజికల్ ఫిజిక్స్)**

కోర్సు వ్యవధి: రెండేళ్లు, ఏడాది ఇంటర్న్‌షిప్.
మొత్తం సీట్లు: 10
అర్హత: కనీసం 60 శాతం మార్కులతో ఫిజిక్స్ ప్రధాన సబ్జెక్టుగా బీఎస్సీ. జామ్ 2023/ జెస్ట్ 2023 స్కోరు సాధించి ఉండాలి.
సీట్ల కేటాయింపు: జామ్ 2023/ జెస్ట్ 2023 స్కోరు, ఇంటర్వ్యూ ఆధారంగా.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 15-05-2023.
పరీక్ష/ ఇంటర్వ్యూకు ఎంపికైన అభ్యర్థుల జాబితా వెల్లడి: 31-05-2023. **పరీక్ష/ ఇంటర్వ్యూ తేదీలు:** 03-07-2023 నుంచి 06-07-2023 వరకు.
వెబ్‌సైట్: https://www.niser.ac.in/

అప్రెంటిస్‌షిప్

ఎన్‌హెచ్‌పీసీ లిమిటెడ్‌లో అప్రెంటిస్ ట్రైనీ ఖాళీలు

ఉత్తరాఖండ్ రాష్ట్రం తనక్‌పూర్ పవర్ స్టేషన్‌లోని ఎన్‌హెచ్‌పీసీ లిమిటెడ్ వివిధ ట్రేడుల్లో ఏడాది అప్రెంటిస్‌షిప్ శిక్షణకు దరఖాస్తులు కోరుతోంది.
అప్రెంటిస్ ట్రైనీ: 45 పోస్టులు
ట్రేడ్: మెకానిక్ (ఎంపీ), సీవోపీఏ, ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, ఎలక్ట్రానిక్, వెల్డర్, వైర్‌మ్యాన్, కార్పెంటర్, మేసన్. **అర్హత:** పదో తరగతి, ఐటీఐ. 2019, 2020, 2021, 2022లో ఐటీఐ ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: 10.04.2023 నాటికి 18 నుంచి 25 సంవత్సరాల మధ్య ఉండాలి. **ఎంపిక:** ఐటీఐలో సాధించిన మార్కుల ఆధారంగా.
అప్రెంటిస్‌షిప్ పోర్టల్‌లో వివరాల నమోదుకు చివరి తేదీ: 03.05.2023.
పోస్టుద్వారా దరఖాస్తులు స్వీకరించడానికి చివరి తేదీ: 15.05.2023.
వెబ్‌సైట్: http://www.nhpcindia.com/home.aspx

ఇంటర్న్‌షిప్‌లు

విజయవాడలో గ్రాఫిక్ డిజైన్ అండ్ డిజిటల్ మార్కెటింగ్

సంస్థ: సక్సీడో
స్టైపెండ్: నెలకు రూ.2,000-5,000
దరఖాస్తు గడువు: ఏప్రిల్ 20
అర్హతలు: గ్రాఫిక్ డిజైన్ అండ్ డిజిటల్ మార్కెటింగ్ నైపుణ్యం, ఆసక్తి ఉన్న విద్యార్థులు
internshala.com/i/3c966d

సోషల్ వర్క్

సంస్థ: స్వేచ్ఛా ఏపీ
స్టైపెండ్: నెలకు రూ.5,000
దరఖాస్తు గడువు: ఏప్రిల్ 19
అర్హతలు: ఎంఎస్-ఆఫీస్, టీచింగ్ నైపుణ్యాలు
internshala.com/i/edebec

విశాఖపట్నం, హైదరాబాద్‌లో ఐఓటీ/ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్

సంస్థ: ఇన్నోవేషన్ డిజైన్ కోషెంట్
స్టైపెండ్: నెలకు రూ.10,000 దరఖాస్తు గడువు: ఏప్రిల్ 19
అర్హతలు: అడ్వినో, ఏఆర్ఎం మైక్రోకంట్రోలర్, సీ++ ప్రోగ్రామింగ్, సీ ప్రోగ్రామింగ్, ఈగిల్, ఎంబెడెడ్ సిస్టమ్స్, ఐఓటీ, మెషీన్ లెర్నింగ్, పీసీబీ డిజైన్, పైథాన్, రాస్‌బెర్రీ పీఐ నైపుణ్యాలు
internshala.com/i/b91de3

విశాఖపట్నం, విజయవాడలో బిజినెస్ డెవలప్‌మెంట్ (సేల్స్)

సంస్థ: అర్బన్ కంపెనీ
స్టైపెండ్: నెలకు రూ.18,000
దరఖాస్తు గడువు: ఏప్రిల్ 19
అర్హతలు: ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడం, ఎంఎస్-ఎక్సెల్, ఎంఎస్-పవర్‌పాయింట్, ఆపరేషన్స్, సేల్స్ అండ్ మార్కెటింగ్ నైపుణ్యాలు
internshala.com/i/29f3e8